# బతుకు పోరు

కథలు



రావు కృష్ణారావు

# బతుకుపోరు

## కథలు

రావు కృష్ణారావు

పంచవటి ఎడ్యుకేషనల్ సొసైటీ
హైదరాబాద్- 500072

# BATUKUPORU

**Telugu Short Stories**

*Written by..*

**Rao Krishnarao**

*Title Cover ...*

**Karunakar**

*Publication No. 2*
*Copy right : Rao Krishnarao*
*Copies : 2000*

*First Published : March, 2005*

Copies are available at : All Branches of

**Visalandhra Book House and Prajasakthi Book House**

***Price : Rs. 50 /-***

Published by

***Panchavati Educational Society***

G-14, Pragathi Enclave, Bhagyanagar Colony

Kukatpally, Hyderabad - 500072

Phone : 040-23065371

## మనసులోని మాట

ఎన్నో కష్టాలకోర్చి పెంచింది మా అమ్మ. చెల్లని నాణెంలాంటి నన్ను చేరదీసి వైద్యంచేసి బతికించి, చదువు చెప్పించి, కాస్తో కూస్తో సంస్కారం నేర్పించి నన్నో మనిషిని చేసిన వారు డా॥ చెలికాని రామారావు గారు, డా॥ స్టాలిన్ గారును. నేను మనిషిగా బతకడానికి తమ స్నేహమనే ప్రాణవాయువునందిస్తూ క్షణక్షణం నన్ను జీవింపచేస్తున్నది నా మిత్రబృందం. వీరందరిని పేరుపేరునా నిరంతరం స్మరించుకుంటూనే ఉంటాను. విస్మరించి బతకలేను.

అనుకోని ఆపద వచ్చి దిక్కు తోచని స్థితిలో ఉన్న నన్ను ఆదుకొని నా జీవితాన్ని నిలిపిన డా॥ ఐ.యస్. రాజు (మాజీ ఎమ్మెల్యే, కొత్తపేట) గారి రుణం ఈ జన్మకు తీరేదికాదు.

అనేక రకాల అనారోగ్యాలతో బాధ పడే నాకు రెండు దశాబ్దాలుగా తన అద్భుత ప్రతిభా పాటవాలతో వైద్య సలహాలనందిస్తున్నది, ప్రొఫెసర్ డి.శేషగిరి రావు, (హెడ్ఆఫ్ కార్డియాలజీ, నిమ్స్,హైద్రాబాద్). దశాబ్దంపాటు తన అమృతహస్తాలతో ఉచిత వైద్యం అందించివారు డా॥ యం.బి.ఆర్.శర్మ గారు. నాకూ నా కుటుంబం మొత్తనికి తమ హస్పిటల్‌లో ఉచిత వైద్య సదుపాయాలందిస్తున్నవారు డా॥ కె.ఎల్. సంపత్ కుమార్, డా॥ కె. వసంత గార్లు, చాలా కాలం నుండి తనస్వంత చొరవతో నాసంరక్షణ చూస్తూ, ప్రాణంతకమైన డ్రగ్ రియాక్షన్ను ప్రారంభంలోనే కనిపెట్టి నాప్రాణాలను రక్షించినది డా॥ యర్రమాటి సత్యనారాయణ, డా॥ జి.యస్.యన్. మూర్తి. నూటికొకరు కూడా బతికే అవకాశంలేని ఆ రియాక్షనుకు వైద్యం చేసి బతికించిన వారు డా॥ దామెర రామారావు గారు, డా॥ యర్రమాటి సత్యనారాయణగారు. ఆ రియాక్షను వల్ల నా చూపు పోకుండా కాపాడిన వారు డా॥ వోటు సుధాకరరెడ్డి గారు. ఫోనులో అడిగినా విసుక్కోకుండా సమస్యవిని సలహాలిస్తున్నది డా॥ వి. సోమశేఖర్(తణుకు), అనేక విధాలనన్నాదుకుంటున్నవారు డా॥ రావు రంగారావు గారు. మా కుటుంబం మంచి చెడ్డలు చూస్తూఅనేక విధాల ప్రోత్సహిస్తున్నది నా మేనమామలు చెలికాని వెంకట్రావు గారు, రాజగోపాల్రావు గారు. "దశాబ్దంపైగా ఆశ్రయమిచ్చి ఆదుకుంటున్నవారు శ్రీ పాలచర్ల సత్యనారాయణగారు" ఇంకా ఎందరో మంచి మనషులు నాజీవితం సాఫీగా సాగడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయ పడుతున్నారు.

చదువుకోవడం, రాసుకోవడం,స్నేహితులతో కాలక్షేపం తప్ప ఇంకేమీ పట్టించుకోక పోయినా,సరదాలు, షికార్లు ఏమీ లేకపోయినా, ఎంతో సహనంతో, ఓర్పుగా నాకు సహకరిస్తూ, నేనీపాటి రాయగలగడానికి ప్రత్యక్షకారకులు నా భార్య సత్యవతి, నాకుమార్తె కమల.

ఇంకెందరో మహానుభావులు. అందరికి వందనాలు.

**రావు కృష్ణారావు**

# కృతజ్ఞతలు

**ఈ** సంపుటిలోని కొన్ని కథలను ప్రచురించిన విశాలాంధ్ర, వార్త, విపుల, ఆంధ్రప్రభ వీక్లీ, 'హాసం', ఆంధ్రజ్యోతి, నవ్య పత్రికల సంపాదకులకూ ప్రతిష్ఠాత్మకమైన 'అరసం' జాతీయ మహాసభల సావనీర్‌లో నా కథను ప్రచురించిన ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ గార్కి  కృతజ్ఞతలు. ఇద్దరి గురించి ప్రత్యేకంగా చెప్పకోవాలి, నా కథలు కొన్ని ప్రచురణకు నోచుకోక నేను నిరాశపడుతున్నప్పుడు నన్ను అనేక విధాల ప్రోత్సహించినవారు శ్రీ గుడిపాటి, శ్రీ ముత్యాల ప్రసాద్ గార్లు. ముఖ్యంగా శ్రీ గుడిపాటి నిరంతర ప్రోత్సాహం లేకుంటే నా కథా రచన రెండు మూడింటితోనే ఆగిపోయేది.

ఈ కథల సంపుటి ముఖచిత్రం నవ్య వీక్లీలో "బతుకుపోరు" కథకు వేసినది. దానిని పునర్ముద్రించడానికనుమతిచ్చిన నవ్య వీక్లీ వారికి, చిత్రకారుడు శ్రీ కరుణాకర్ గారికి కృతజ్ఞతలు. అడగ్గానే ముందు మాట రాసిచ్చిన ఆర్వియార్ మాష్టారికి, అభిప్రాయం రాసిన శ్రీ గుడిపాటికి, కృతజ్ఞతలు. **"నా పాలిటి దేవుడు"** వ్యాసాన్ని *డా॥ చెలికాని రామారావు స్మారకోపన్యాసాల సంకలనం* ***"వీక్షణం"*** *నుండి పునర్ముద్రించడానికి అనుమతించిన డా॥ చెలికాని రామారావు మెమొరియల్ కమిటీకి కృతజ్ఞతలు.*

పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దిన శ్రీ అల్లం నాగేశ్వరరావు గారికి  కృతజ్ఞతలు.

ఈ కథలు ఓ సంపుటిగా మీ చేతుల్లో ఉండటానికి ఏకైక కారణం
**పంచవటి ఎడ్యుకేషనల్ సొసైటీ** వారి చొరవతో కూడిన సామాజిక నిబద్ధతే!

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| *1.* | ఉభయభ్రష్టుడు | ... | *1* |
| *2.* | అవమానం | ... | *8* |
| *3.* | లౌక్యం | ... | *15* |
| *4.* | చాణక్య నీతి | ... | *23* |
| *5.* | వీడే నా కొడుకు | ... | *31* |
| *6.* | అనుబంధం | ... | *41* |
| *7.* | అలగాజనం | ... | *46* |
| *8.* | పిచ్చివెధవ | ... | *50* |
| *9.* | గోదానం | ... | *55* |
| *10.* | కోడిగుడ్డు | ... | *59* |
| *11.* | ఎద్దుపుండు | ... | *61* |
| *12.* | బతుకుపోరు | ... | *68* |
| *13.* | కాంట్రాక్టు బతుకులు | ... | *76* |
| *14.* | పుచ్చుతున్న పట్టుగొమ్మలు | ... | *85* |
| *15.* | విశ్వబాంకు | ... | *96* |

| | | |
|---|---|---|
| *16. తమసోమా జ్యోతిర్గమయ* | ... | *103* |
| *17. మానవ జన్మ* | ... | *109* |
| *18. లొట్టబోయిన లోకం కన్ను* | ... | *117* |
| *19. బూట్ పాలిష్* | ... | *122* |
| *20. కుక్క కాటుకి.....* | ... | *125* |
| *21. మాం రక్షంతు* | ... | *131* |
| *22. జ్యేష్టావ్రతం* | ... | *139* |
| *23. నాలెడ్జి సొసైటీ* | ... | *146* |
| *24. నగరంలో గరం గరం* | ... | *153* |
| *25. మీరొచ్చారు కదా.....* | ... | *159* |
| *26. నాకు నచ్చిన కథ (వ్యాసం)* | ... | *170* |


H H H

# ఉభయ భ్రష్టుడు

**“పిల్లలున్నారాండి?”** కొంచెం దీర్ఘం తీస్తూ అడిగాడు బక్క మనిషి. త్రీ సీటర్ బెర్త్ మీద దారి పక్కనే కూర్చున్నాడాయన.

“ఇద్దరండీ” వినయంగా చెప్పాడు బక్కాయనకు ఎదురు ముఖంగా విండోపక్క సింగిల్ సీట్లో కూర్చున్న పెద్ద మనిషి.

‘‘పెళ్ళయిందాండీ...’’ మళ్ళీ యధాలాపంగా అడిగాడు బక్కాయన. మిగతా ప్రయాణీకులందరూ నవ్వుతున్నారు.

“ఏం? వేళాకోళమాడుతున్నారా?’... ఇద్దరు పిల్లలంటే పెళ్ళయిందా అనడుగుతారేంటి?” కోపంగా అన్నాడా పెద్దమనిషి.

“కోప్పడకండి సార్! నేనడిగింది పిల్లలకి పెళ్ళయిందా అని” బక్కాయన చెప్పాడు. తెల్లమొహం వేశాడా పెద్దమనిషి. అందరూ నవ్వేశారు. చివరికా పెద్దమనిషి కూడా.

రైలు వాల్తేరులో బయలుదేరిందగ్గర్నుండీ ఇలాగే జోకులు పేల్చేస్తున్నాడా బక్కాయన. ఆయన పక్కనే కూర్చున్నాడు సురేష్. అతనికి బాగా నచ్చాడాయన. చప్పి దవడలు, కొంచెం ఎత్తుపళ్ళు, దవడ ఎముక, కంటి కింద ఎముక స్పష్టంగా తెలుస్తున్నాయి. గుంటకళ్ళు, నున్నగా దువ్విన జుట్టు చెంపల దగ్గర నెరిసింది. ఫొటో చూపిస్తే మనిషి కురూపి అని అందరూ అంటారు. కాని ఎదురుగా ఉన్న ఆ బక్కాయన ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాడు. ఆయన అందమంతా ఆయన చూపుల్లోనూ, చూపు మరల్చుతున్నప్పుడు కళ్ళలో కనిపించే మెరుపుల్లోనూ ఉందనిపించింది సురేష్‌కు. అందరూ గొల్లున నవ్వుతుంటే ఆయన పెదాల మీద కదలాడే చిరునవ్వు. ఎత్తుపళ్ళు కనిపించకుండా పెదాలు బిగిస్తున్నప్పటి ముఖకవళికలు మనోహరంగా ఉన్నాయనిపించిందతనికి.

సురేష్ ఆఫీసు పని మీద వైజాగ్ వచ్చి తిరిగి హైదరాబాద్ వెళుతున్నాడు. అతనికి ఎసి ఫస్ట్‌క్లాస్ ఎలిజిబిలిటీ ఉన్నా సెకండ్ క్లాసులోనే ప్రయాణిస్తాడు వీలయినంత వరకూ. మామూలు జనాన్ని దగ్గరగా పరిశీలించడం అతనికి సరదా! మంచి అనుభవాలు ఎదురవుతాయని అతని ఆశ. ఈరోజు అతని ఆశ నెరవేరినట్లనిపించింది.

“నమస్తే గురుగారూ!” వస్తూనే బక్కాయన్ను పలకరించాడు టీ అమ్మే అబ్బాయి.

"టీ ఇవ్వరా అబ్బాయ్!" అన్నాడు బక్కాయన. అతను టీ అందిచ్చాడు ప్లాస్టిక్ గ్లాసులో.

"ఎంత? అడిగాడు బక్కాయన.

"ఇవ్వండి సార్! ఇవ్వాళ కొత్తగా అడుగుతున్నారేంటి?" అనుమానంగా చూస్తూ అన్నాడతను.

"టీకి ఎంతివ్వాలని అడిగితే అలా కంగారు పడతావేంటి?"

"రెండ్రూపాయిలివ్వండి! పోయి అమ్ముకుంటాను".

"గ్లాసుతో బాటేనా? లేక గ్లాసిచ్చేయాలా?" సన్నగా నవ్వులు మొదలయ్యాయి.

"గ్లాసుతోబాటే! టీకి గ్లాసు ఫ్రీ!" నవ్వుతూ అన్నాడు.

"గ్లాసు కడిగిచ్చేస్తాను. ఎంత తగ్గిస్తావు?"

టీ అబ్బాయి మొహం మీద నవ్వు మాయమయింది. "నాకక్కర్లేదు. అలా తగ్గించడం కుదరదు" అన్నాడు.

"ఏరిన గ్లాసులు ఏ రేటుక్కొంటున్నావో అంతే తగ్గించు చాలు" నవ్వకుండా అన్నాడు బక్కాయన. అందరూ పకపకా నవ్వేశారు. టీ అబ్బాయి మొహం చిన్నబోయింది.

"చాల్చాల్లెండి. మీ మాటలింటే మా దగ్గరింకెవరూ టీ తాగరు. మీకు దణ్ణం పెడతాను. నన్నొదిలేయండి సార్!" బతిమాలుతున్నట్లన్నాడు.

రెండ్రూపాయలతనికిచ్చి 'సరే ఫో' అని మళ్ళీ అంతలోనే "అవునొరేయ్ ఈ రెండూ కూడా తీసుకుని వీరయ్య తాతకు టీ ఇచ్చిపో. గుమ్మం దగ్గర కూర్చునుంటాడు" అన్నాడు బక్కాయన.

టీ అబ్బాయి బక్కాయనందించిన రెండు కాసుల్లోనూ ఒకటి మాత్రం తీసుకుని "రూపాయి చాల్లెండి. తాతకు టీ ఇస్తాను" అంటూ వేగంగా వెళ్ళిపోయాడు.

బక్కాయన నెమ్మదిగా సురేష్‌తో అన్నాడు "బాగా బతికినోడు. వయసయిపోయింది. సొంత ఊళ్ళో అడుక్కోలేక పొరుగూరెళ్ళి అడుక్కుంటాడు. నా దగ్గర తీసుకోడానిక్కూడా మొహమాటపడతాడు"

సురేష్‌కు బక్కాయన మీద మోజు పెరిగింది. "మీరు బాగా మాట్లాడతారండీ" అన్నాడు.

"ప్రతిరోజూ రానూపోనూ అయిదుగంటల ప్రయాణం. కాలక్షేపం కోసం సరదాగా అలా మాట్లాడతాను. మా వాళ్ళంతా పేకాటాడుకుంటారు. నాకది రాదు" అని కొంచెం బిగ్గరగా 'నవ్వుతూ బతకాలిరా, నవ్వుతూ చావాలిరా' అన్నారు కదండీ. నవ్వుతూ బతకడమెలాగూ సాధ్యం కావడంలేదు. అందుకని మన రైళ్ళల్లో ప్రయాణం చేసేటప్పుడు నవ్వుతూ ఉంటే రెండోదన్నా సాధించిన వాళ్ళమవుతాం గదా..."

జనం గొల్లున నవ్వారు. నవ్వాపుకొని సురేష్ అడిగాడు.

"మీరు రోజూ ఇంతదూరం ప్రయాణించే బదులు వైజాగ్‌లోనే ఉండొచ్చు కదా?"

“పిఠాపురం మహారాజువారు చనిపోయిం తర్వాత ఊరికి పెద్దదిక్కు లేకుండాపోయింది. నేను కూడా ఊరొదిలేస్తే బాగోదని...’ నసిగాడు బక్కాయన.

మళ్ళీ నవ్వులు. ఓ కుర్రాడు అడుక్కుంటూ వచ్చాడు. అందరినీ అడిగాడు గాని బక్కాయన్ను అడగలేదు.

“ఒరేయ్! ఈసారి నాకు మంచి చెప్పులు తెచ్చిపెట్టు. క్రితంసారి నువ్విచ్చినవి అంత బాగోలేవు. నా సైజు ఎనిమిది. గుర్తుంది కదూ” అన్నాడు బక్కాయన.

“ఊరుకోండి సార్! పాసింజర్లు నిజమనుకొని నన్ను తంతారు” అంటూ వెళ్ళిపోయాడు. జనానికి ఆలస్యంగా అర్థమయింది. విరగబడి నవ్వసాగారు. సురేష్‌కు ఎదురు ముఖంగా కిటికీ పక్కనే కూర్చున్న ముసలాయన కండువా నోటికడ్డం పెట్టుకుని నవ్వాపుకోడానికి నానా తంటాలు పడుతున్నాడు. ఆ ముసలాయన భార్యేమో ఆయనకెదురుగా కిటికీవార కూర్చొని పూనకం పూనినదానిలా ఊగిపోతూ బోసినవ్వులు నవ్వుతోంది. ఆమె నవ్వు చూసిన సురేష్‌కు లోకంలోని ఆనందమంతా ఆమెలోనే ఉందనిపించింది.

టి.టి.ఇ. వచ్చాడు. అందరూ టిక్కెట్లు చూపిస్తున్నారు. అంతలో బక్కాయన “సార్! నాది చూపించమంటారా?” అనడిగాడు. గొల్లున నవ్వేశారు అందరూ!

“అదేసార్! పాస్ చూపించమంటారా?” అన్నాడు మళ్ళీ.

“నిన్నసలు రిజర్వుడు కంపార్ట్‌మెంట్‌లో ఎవరెక్కమన్నారు? ఏదో రోజున నిన్ను నడుస్తున్న ట్రైన్లో నుండి కిందకి తోసేస్తాను” అన్నాడు టి.టి.ఇ..

టి.టి.ఇ..కి బాగా కోపం వచ్చిందనిపించి అందరూ సైలెంటయిపోయారు. కాని అతనింకేం మాట్లాడకుండా మిగతావారి టిక్కెట్లు కూడా చూసి లేచి వెళ్ళిపోతూ వెనక్కు తిరిగి “అవునొరేయ్ సుబ్బా! మొన్న నువ్వో పెద్దమనిషిని ఆగకుండా నవ్వించేశావు కదా! అతనికి హెర్నియా ఉందట. రాజమండ్రి వెళ్ళేసరికి నొప్పెక్కువయిపోయి అక్కడే దిగి హాస్పిటల్‌కి వెళ్ళాడు. నీ మీద కేసు పెడతాడట చూసుకో” అన్నాడు.

“ఇదెక్కడి గొడవరా బాబూ! అయ్యా ఇక్కడెవరికైనా హెర్నియాలు అవి ఉన్నాయా? నేను నోర్మూసుకుని కూర్చుంటాను. లేదా ఇంకోచోటికి పోతాను” అన్నాడు బక్కాయన.

బక్కాయన టి.టి.ఇ.   స్నేహితులని గ్రహించి నివ్వెరపోయిన జనం బక్కాయన భయం నటిస్తూ చెప్పిన మాటలు విని నవ్వుకున్నారు.

ముసలాయన “నెలకోసారైనా ఇలా నవ్వగలిగితే ఏ జబ్బూ రాదు” అన్నాడు.

“రైలు తుని స్టేషన్‌లో ఆగింది. సురేష్ లేచి కిటికీ దగ్గరగా మొహం పెట్టి ప్లాట్‌ఫాం పైకి చూశాడు. చిన్నప్పుడు తనా ఊర్లో పెరిగాడు. కాల్చిన జీడిపప్పు రెండు ప్యాకెట్లు కొన్నాడు.

చాలా స్టయిల్‌గా ఉన్న యువకుడొకడు బెర్త్ నెంబరు చూసుకుని బక్కాయన, సురేష్‌ల కెదురు బెర్త్ మీద కూర్చున్నాడు. ట్రయిను బయలుదేరింది. ముసలాయన ఆ యువకుడిని "బాబూ ఈ బెర్త్ నీదా? నాది మిడిల్. నువ్వా బెర్త్ మీద పడుకుంటావా?" అనడిగాడు.

దానికి యువకుడు విసుగ్గా, చిరాకు ముఖంపెట్టి "అలా కుదరదు. కావాలనే ఈ లోయర్ బెర్త్ రిజర్వు చేయించుకున్నాను" అని చెప్పి "వెధవ న్యూసెన్సు, ముందు శ్రద్ధ ఉండదు. ట్రైను ఎక్కగానే మిగతా వాళ్ళని చంపుకు తినడం" అంటూ గొణుక్కున్నాడు. సురేష్‌కి కోపం వచ్చింది. బక్కాయన మొహంలో కూడా రంగులు మారి మళ్ళీ మామూలయ్యి తదేకంగా ఆ యువకుణ్ణే చూడసాగాడు.  ఈలోపు ఒకతను సీటు వెతుకుతూ వచ్చాడు. బక్కాయన తాను జరిగి కొంత చోటిచ్చాడు.

ఆ యువకుణ్ణెక్కడో చూసినట్లనిపించింది సురేష్‌కి. ఎక్కడో గుర్తుకు రావడం లేదు. మరింత పరిశీలనగా చూశాడతణ్ణి. జీన్‌ప్యాంట్, టీ షర్ట్, చేతికి రిస్ట్ వాచ్, మరో చేతికి కాషాయరంగు తాడు, నుదుటిన తెల్లనిబొట్టు, చేతి వేళ్ళకు ఉంగరాలున్నాయి. అవి దేవుళ్ళ బొమ్మలేమో అప్పుడప్పుడు వాటిని ముద్దాడి కళ్ళకద్దుకుంటున్నాడు.

జీడిపప్పు పాకెట్ ఒకటి బక్కాయనకివ్వబోయాడు సురేష్.

"వద్దండీ నేను నాలుగు రాళ్ళు వెనకేసుకున్నాను. జీడిపప్పు తినను" అన్నాడాయన.

"అదేమిటి?" అయోమయంగా అడిగాడు సురేష్.

"నాకు కిడ్నీలలో రాళ్లున్నాయట. జీడి పప్పు తినొద్దన్నారు. కిడ్నీలు వెనుకవైపే కదా ఉంటాయి."

అందరూ నవ్వేశారు. కొత్త యువకుడు కూడా! సురేష్ కూడా నవ్వినా కొంత బాధనిపించింది.

సురేష్ జాగ్రత్తగా పొట్టు వలుచుకొని "జీపడిప్పు తినసాగాడు. మంచి పలుకు సురేష్ చేతిలోంచి జారి  కిందపడిపోయింది. సురేష్ దానికేసి బాధగా చూశాడు. అది గమనించిన బక్కాయన "జీడిపప్పు కిందపడితే తీసుకోవచ్చు సెనగలో బఠాణీలో అయితే తీసుకోకూడదు" అన్నాడు.  అందరూ మళ్ళీ నవ్వారు.

'మానవ నైజాన్ని ఎంత చమత్కారంగా బయటపెట్టాడీయన' అనుకొంటూ ఆశ్చర్యంగానూ, అబ్బురంగానూ బక్కాయన కేసి చూశాడు సురేష్.

"మీరేం చేస్తుంటారండీ!" జరిగి చోటిస్తే కూర్చున్న వ్యక్తి నడిగాడు బక్కాయన.

"మాకు వెల్డింగు షాపుందండి" చెప్పాడతను.

"మీరు విరిగినవి వెల్డింగ్ చేయగలరా?"

బక్కాయనడిగాడు. మళ్ళీ ఏదో జోకు పేల్చబోతున్నాడని ముసలాయన, ముసలావిడ,

పెద్దమనిషి అందరూ ముందుకు వంగి చెవులు రిక్కించి వింటున్నారు.

"చేస్తామండీ" చెప్పాడతను.

"మీరే నయమండి మా ఇంటికవతల వీధిలో దుర్గారావు వెల్డింగు షాపుంది. 'విరిగిపోయాయి వెల్డింగ్ చేసి పెట్టవయ్యా' అంటే నావల్ల కాదు, నేనే కాదు ఈ ప్రపంచంలోనే ఎవరు చెయ్యలేరని బుకాయించాడు" చెప్పాడు బక్కాయన.

"ఇంతకీ ఏం వస్తువులవీ" అనుమానంగా అడిగాడతను.

"అబ్బే పెద్ద వస్తువులేం కావండి. లీటరు పాలు విరిగిపోతే తీసుకెళ్ళి వెల్డింగ్‌చేసి పెట్టమనడిగానంతే!"

రైలుపెట్టె ఊపు కుదుపుగా మారేలా నవ్వడం మొదలుపెట్టారు. ముసలావిడకి మళ్ళీ పూనకం వచ్చినట్టుంది. ఈసారావిడ పైట చెంగు నోట్లో కుక్కుకొని తల విదిలించసాగింది. పెట్టెలో మిగతావాళ్లు కూడా ఇటు రాసాగారు. సురేష్‌కి పొట్ట నొప్పి అనిపించసాగింది. పెద్ద మనిషి నవ్వి నవ్వి ఆ నవ్వు దగ్గుగా మారి ఉక్కిరి బిక్కిరవుతున్నాడు. కొత్త యువకుడు నవ్వు అదుపు చేసుకోవడానికి నానాతంటాలు పడుతున్నాడు. వెల్డింగ్ షాపతను నవ్వు భరించలేక ముందు బక్కాయన మీదికి వాలిపోయాడు. తర్వాత బెర్త్‌మీదినుండి కిందకి జారిపోయి అలానే కూర్చొని నవ్వసాగాడు. ట్రయిను అన్నవరంలో ఆగి మళ్ళీ బయలుదేరింది. అందరూ గుడికేసి చూసి నమస్కరిస్తున్నారు. కొత్త యువకుడు చాలా శ్రద్ధగా నమస్కరించాడు.

నమస్కారాలయ్యేవరకూ ఆగి "బాబూ నీ పేరేమిటి?" అనడిగాడు బక్కాయన.

"విక్రమ్" చాలా నిర్లక్ష్యంగా చెప్పాడాయువకుడు.

సురేష్ జ్ఞాపకాల్లో మెరుపు మెరిసింది.. 'ఎస్! వీడు విక్కీయే ఎంతయిపోయాడు' అనుకున్నాడు.

"బాబూ విక్రమ్! ఇదేంపాంటు?"

"జీన్స్" మొహంలో భయం ఛాయలు కనిపిస్తుండగా చెప్పాడు విక్రమ్.

"తొడలమీద అలా వెలసిపోయిందేమిటి?" అడిగాడు బక్కాయన.

విక్రమ్ జవాబు చెప్పకుండా "బార్బేరియన్స్, అన్ సివిలైజ్డ్ బ్రూట్స్" అని వినబడేలా గొణుక్కున్నాడు. బక్కాయన మొహం రంగుమారి మళ్ళీ మామూలయ్యింది.

'కొరివితో తల గోక్కున్నాడు వెర్రివెధవ' అనుకున్నాడు సురేష్. చిన్ననాటి మిత్రుడు విక్కీపై జాలీ కలిగింది.

"అది ఫ్యాషనండీ" వెల్డింగ్ షాపతను చెప్పాడు.

"ఆ టీషర్ట్‌మీద పెద్దక్షరాలతో రాసుందేమిటి?" విక్రమ్ నుద్దేశించి అడిగాడు బక్కాయన. విక్రమ్ మాట్లాడలేదు కోపంగా ఉన్నాడు. ఎవరూ మాట్లాడలేదు.

‘ఎందుకడిగాడా?’ అని ఆలోచిస్తూ “అది  నైకీ అనే ప్రపంచ ప్రసిద్ధి చెందిన షూ కంపెనీ పేరు” చెప్పాడు సురేష్.

“వాళ్ళు ఫ్రీగా ఇచ్చారా?” మళ్ళీ  అడిగాడు బక్కాయన.

“వాళ్ళేం ఫ్రీగా ఇవ్వరు. మనం కొనుక్కోవడమే” చెప్పాడు సురేష్.

“మా ఊళ్లో కొన్ని ధార్మిక సంస్థలు, కొందరు దాతలు, అంగీలమీద, బనీన్లమీద తమ పేర్లుప్రింటు చేయించి బీదలకు పంచుతుంటారు. ఇది అలాంటిదేమో అనుకున్నాను” చెప్పాడు బక్కాయన

విక్రమ్‌కేసి చూసి మరీ జనం విరగబడి నవ్వసాగారు. సురేష్  కూడా నవ్వాపుకోలేక పోయాడు. కాని విక్రమ్ మీద జాలేసింది. అతని మొహం చూడలేకపోయాడు. అదీకాక తనక్కూడా అలాంటి టీ షర్టులున్న సంగతి గుర్తుకొచ్చి సిగ్గుగా అనిపించింది. “నిజమే మన డబ్బుతో కొంటూ ఆ కంపెనీల పేర్లెందుకు ప్రచారం చెయ్యాలి? ఈ విషయం తనకెపుడూ తట్టలేదు. ఈసారలాంటివి కొనకూడదు” అనుకున్నాడు.

విక్రమ్ పరిస్థితి దారుణంగా ఉంది. తల వంచుకొని కూర్చున్నాడతను. బక్కాయన లేచి నుంచున్నాడు. చనువుగా విక్రమ్ భుజంమీద చెయ్యివేసి “నీకు ఇంగ్లీషు బాగా వచ్చుకదా! ‘ఉభయభ్రష్టుడ్ని’  ఇంగ్లీషులో ఏమంటారు?”

విక్రమ్ తలెత్తి వెర్రిచూపులు చూస్తూ ఉండిపోయాడు. “తెలుసుకో! అది నీకు అవసరం” అని సురేష్‌కి షేక్‌హేండిచ్చి గుమ్మంవైపు కదిలాడు. సురేష్ బక్కాయన వెనకే గుమ్మం దగ్గరకెళ్ళాడు. రైలు ఆగింది. ఆయన దిగి వెళ్ళిపోయాడు. ఇంక ఆయన కనిపించడు. సురేష్‌కు చాలా వెలితిగా అనిపించింది. రెండు గంటల్లో ఎంత ప్రభావం చూపాడు అనుకుంటూ ఆలోచనల్లో మునిగాడు.

కొంతసేపటికి సురేష్ తన సీట్లో కొచ్చి కూర్చున్నాడు. ఎదురుగా ఉన్న విక్రమ్‌కేసి తేరిపార చూశాడు. తనకంటే అయిదేళ్ళు చిన్నవాడు. వాళ్లింటికి ఎదురింట్లో అద్దెకుండేవారు సురేష్ కుటుంబం. సెలవొస్తేచాలు “సూరీ! సూరీ” అని వదలకుండా తిరిగేవాడు. సురేష్ నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ అవడంవల్ల సురేష్‌ఫస్ట్ ఇయర్  అయింతర్వాత తునినుండి వెళ్ళిపోయారు. మళ్లీ ఇదే చూడటం.

“నువ్వు బలరామయ్యగారబ్బాయి విక్కీవి కదూ!” సూటిగా అడిగాడు.

“అవును మీరెవరు?” అడిగాడు విక్రమ్.

“నేను అచ్యుతం మాష్టారబ్బాయి ‘సూరి’ని గుర్తుందా?” ఉత్సాహంగా అడిగాడు.

విక్రమ్ ఒక్కనిమిషం మౌనంగా ఉండి “నాకు గుర్తులేదు.. అయినా అపరిచితులను ‘నువ్వు’

అని సంబోధించడమేనా మీ సంస్కారం?” కరకుగా అన్నాడు.

సురేష్ తెల్లబోయాడు. తర్వాత తేరుకొని “అయామ్ సారీ... సర్” అన్నాడు.

విక్రమ్ కళ్లలో విజయగర్వం కనిపించింది.

‘హేరి వెధవా! బక్కాయనమీద కోపం నామీద చూపిస్తున్నావా? నువ్వు నిజంగా ఉభయభ్రష్టుడవే’ అనుకున్నాడు.

H H H

ఒక పెద్ద కంపెనీలో ఇంటర్వ్యూ కొచ్చిన విక్రమ్ పిలుపుకోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నాడు. చాలా మంచి జాబ్! వస్తుందో రాదో. మూడే పోస్టులు. ఎనిమిది మందిని పిలిచారు. వస్తుందో, రాదో! టెన్షన్‌గా ఉంది. బాగా ప్రిపేరయ్యాడు. కాని నిన్న బక్కవెధవ తన మూడ్ అంతా పాడుచేశాడు. దానికా సూరిగాడు వంతపాడాడు. అందుకే ‘బాగా బుద్ధి చెప్పాను వెధవకి, ఇంటర్వ్యూ కాన్ఫిడెంట్‌గా చెయ్యాలి’ అనుకున్నాడు.

విక్రమ్‌కి పిలుపొచ్చింది. గదిలోకి అడుగుపెట్టగానే అందర్నీ విష్ చేస్తూ ఎదురుగా ఉన్న ముగ్గురిలో మధ్యనున్నతన్ని చూసి బిగుసుకుపోయాడు. అడుగు ముందుకు పడలేదు.

‘పర్సనల్ మేనేజర్’ అన్న నేమ్ ప్లేటు వెనుకసీటులో కూర్చునున్నాడు సురేష్.

H H H

*రచన: మే,. 2002* *ప్రచురణ విపుల : జూన్ 2003.*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1890**

* * *